


# రమ్ము

**మూలవాక్యము:-** ప్రక 4:1 ఈ సంగతులు జరిగిన తరువాత నేను చూడగా అదిగో పరలోకమందు ఒక తలుపు తెరవబడియుండెను. మరియు నేను మొదట వినిన స్వరము బూర ధ్వనివలె నాతో మాటలాడగా వింటిని. ఆ మాటలాడినవాడు ఇక్కడికి ఎక్కి రమ్ము; ఇక మీదట జరుగవలసిన వాటిని నీకు కనుపరచెదననెను.

❖ **భక్తుడు దేవునిని "రమ్ము" అని పిలుస్తున్నాడు. ఎందుకు పిలుస్తున్నాడో చూద్దాం :-**

**1. యెహోవా తిరిగి రమ్ము, నన్ను విడిపింపుము:-** కీర్త 6:4

యెహోవా తిరిగి రమ్ము, నన్ను విడిపింపుము. నీ కృపను బట్టి నన్ను రక్షించుము.

**2. నా సహాయమునకు త్వరగా రమ్ము:-** కీర్త 38:22

రక్షణకర్తవైన నా ప్రభువా, నా సహాయమునకు త్వరగా రమ్ము.

కీర్త 40:13 యెహోవా దయచేసి నన్ను రక్షించుము. యెహోవా, నా సహాయమునకు త్వరగా రమ్ము.

**3. విడిపించుటకు త్వరగా రమ్ము:-** కీర్త 70:1

దేవా, నన్ను విడిపించుటకు త్వరగా రమ్ము యెహోవా నా సహాయమునకు త్వరగా రమ్ము.

**4. నన్ను రక్షించుటకు త్వరగా రమ్ము:-** కీర్త 70:5

నేను శ్రమల పాలై దీనుడనైతిని. దేవా నన్ను రక్షించుటకు త్వరపడి రమ్ము నాకు సహాయము నీవే నా రక్షణకర్తవు నీవే. యెహోవా ఆలస్యము చేయకుమీ.

**5. నీ విశ్రాంతి స్థలములో ప్రవేశించుటకు రమ్ము:-** కీర్త 132:8

యెహోవా, లెమ్ము నీ బలసూచకమైన మందసముతో కూడ రమ్ము నీ విశ్రాంతి స్థలములో ప్రవేశింపుము

**6. ప్రభువా రమ్ము:-** 1కొరింథీ 16:22

ఎవడైనను ప్రభువును ప్రేమింపకుంటే వాడు శపింపబడును గాక; ప్రభవు వచ్చుచున్నాడు. (ఆదిమ బాషలో మరన్ఆత అనగా ప్రభువు వచ్చుచున్నాడు, లేక ప్రభువు వచ్చియున్నాడు లేక ప్రభువా రమ్ము.)

**7. ప్రభువైన యేసూ రమ్ము:-** ప్రక 22:20

ఈ సంగతులను గూర్చి సాక్ష్యమిచ్చువాడు అవును, త్వరగా వచ్చుచున్నానని చెప్పుచున్నాడు. ఆమేన్; ప్రభువైన యేసూ రమ్ము.

❖ దేవుడు భక్తుని రమ్ము అని పిలుస్తున్నారు. ఎందుకు పిలుస్తున్నారో వాక్యములో గమనిద్దాం:-

1. కాగా రమ్ము నిన్ను ఫరో యొద్దకు పంపెదను. (దేవుడు మోషేను పిలుచుట) :- నిర్గ 3:10 కాగా రమ్ము నిన్ను ఫరో యొద్దకు పంపెదను; ఇశ్రాయేలీయులైన నా ప్రజలను నీవు ఐగుప్తులో నుండి తోడుకొని పోవలెననెను.

2. కొండ యెక్కి నా యొద్దకు రమ్ము.(దేవుడు మోషేకు ధర్మశాస్త్రము ఇచ్చుటకు పిలుచుట):- ద్వితీ 10:1 ఆ కాలమందు యెహోవా మునుపటి వాటి వంటి రెండు రాతి పలకలను నీవు చెక్కుకొని కొండ యెక్కి నా యొద్దకు రమ్ము. మరియు నీవు ఒక కఱ్ఱ మందసమును చేసికొనవలెను.

❖ మనుష్యులు మనుష్యులను "రమ్ము" అని పిలుస్తున్నారు. ఎందుకో చూద్దాం:-

1. యెహోవా వలన ఆశీర్వదింపబడిన వాడా లోపలికి రమ్ము (లాబాను, అబ్రాహామును పిలుచుట) ఆది 24:31:- లాబాను యెహోవా వలన ఆశీర్వదింపబడిన వాడా లోపలికి రమ్ము ; నీవు బయట నిలువనేల? ఇల్లును ఒంటెలకు స్థలమును నేను సిద్ధము చేయించితిననెను.

2. కావున నేనును నీవును నిబంధన చేసికొందుము రమ్ము: (లాబాను, యాకోబును పిలుచుట) :- ఆది 31:44 :- కావున నేనును నీవును నిబంధన చేసికొందుము రమ్ము, అది నాకును నీకును మధ్య సాక్షిగా ఉండునని యాకోబుతో ఉత్తరమియ్యగా

3. నా యొద్దకు రమ్ము (యోసేపు, యాకోబును పిలుచుట):- ఆది 45:9 :- మీరు త్వరగా నా తండ్రి యొద్దకు వెళ్లి అతనితో నీ కుమారుడైన యోసేపు దేవుడు నన్ను ఐగుప్తు దేశమంతటికి ప్రభువుగా నియమించెను. నా యొద్దకు రమ్ము, అక్కడ ఉండవద్దు.

4. మాతో కూడ రమ్ము, మేము మీకు కూడ మేలు చేసెదము:- (మోషే తన మామయగు మిద్యానీయుడైన రెవూయేలు కుమారుడగు హోబాబును పిలుచుట):- సంఖ్యా 10:29 :- మోషే తన మామయగు మిద్యానీయుడైన రెవూయేలు కుమారుడగు హోబాబుతో మోషే యెహోవా మాకిచ్చెదనని చెప్పిన స్థలమునకు మేము ప్రయాణమై పోవుచున్నాము; మాతో కూడ రమ్ము, మేము మీకు కూడ మేలు చేసెదము; యెహోవా ఇశ్రాయేలీయులకు తాను చేయబోవు మేలును గూర్చి వాగ్దానము చేసెననగా

5. ఈ సున్నతి లేని దండు కాపరుల మీదికి పోదము రమ్ము:- (యోనాతాను తన ఆయుధములు మోయు వానిని పిలుచుట):-1సమూ 14:6 యోనాతాను ఈ సున్నతి లేని వారి దండు కాపరుల మీదికి పోదము రమ్ము; యెహోవా మన కార్యమును సాగించునేమో, అనేకుల చేతనైనను కొద్ది మంది చేతనైనను రక్షించుటకు యెహోవాకు అడ్డమా అని తన ఆయుధములు మోయువానితో చెప్పగా

6. పోదము రమ్ము (ఆయుధములు మోయువాడు యోనాతానును పిలుచుట):- 1సమూ 14:7:- అతడు నీ మనస్సులో ఉన్నదంతయు చేయుము, పోదము రమ్ము. నీ యిష్టానుసారముగా నేను నీకు తోడుగానున్నానని అతనితో చెప్పెను.

## 7. నా వెనుక రమ్ము (యోనాతాను తన ఆయుధములు మోయు వానిని పిలుచుట) :-

1సమూ 14:12 యోనాతానును అతని ఆఆయుధములను మోయు వానిని పిలిచి మేము మీకు ఒకటి చూపింతుము రండని చెప్పినప్పుడు యోనాతాను నా వెనుక రమ్ము, యెహోవా ఇశ్రాయేలీయుల చేతికి వారినప్పగించెనని తన ఆయుధములు మోయు వానితో చెప్పి

❖ ఎవరైన మనలను రమ్ము అని పిలిచినప్పుడు సమ్మతింపకూడని విషయాలు:-

**1.** 1సమూ 17:44 నా దగ్గరకు రమ్ము, నీ మాంసమును ఆకాశ పక్షులకును భూమృగములకును ఇచ్చివేతునని ఆ ఫిలిష్తీయుడు దావీదుతో అనగా

**2.** సంఖ్యా 23:7 అప్పుడు బిలాము ఉపమానరీతిగా ఇట్లనెను. ఆరాము నుండి బాలాకు తూర్పు పర్వతముల నుండి మోయాబు రాజు నన్ను రప్పించి రమ్ము; నా నిమిత్తము యాకోబును శపింపుము; ఇశ్రాయేలును భయపెట్టవలెను అనెను.

**3.** సంఖ్యా 23:13 అప్పుడు బాలాకు దయచేసి నాతో కూడ మరియొక చోటికి రమ్ము. అక్కడ నుండి వారిని చూడవచ్చును; వారి చివర మాత్రమే కనబడును గాని వారందరు నీకు కనబడరు; అక్కడ నుండి నా నిమిత్తము వారిని శపింపవలెనని అతనితో చెప్పి

**4.** సంఖ్యా 23:27 బాలాకు నీవు దయచేసి రమ్ము; నేను వేరొక చోటికి నిన్ను తోడుకొని పోయెదను; అక్కడ నుండి నా నిమిత్తము నీవు వారిని శపించుట దేవుని దృష్టికి అనేకూలమగునేమో అని బిలాముతో చెప్పెను.

**5.** సామె 1:11 మాతో కూడ రమ్ము మనము ప్రాణము తీయుటకై పొంచియుందము. నిర్దోషియైన యొకని పట్టుకొనుటకు దాగియుందము.

**6.** సామె 1:12 పాతాళము మనుష్యులను మింగివేయునట్లు వారిని జీవముతోనే మింగివేయుదము. సమాధి లోనికి దిగువారు మింగబడునట్లు వారు పూర్ణ బలముతో నుండగా మనము వారిని మింగివేయుదము రమ్ము అని వారు చెప్పునప్పుడు ఒప్పకుము.

**7.** సామె 7:18 ఉదయము వరకు వలపుదీర తృప్తి పొందుదము రమ్ము, పరస్పర మోహము చేత చాల సంతుష్టి నొందుదము రమ్ము.

ముగింపు:- ప్రక 4:1 ఈ సంగతులు జరిగిన తరువాత నేను చూడగా, అదిగో పరలోకమందు ఒక తలుపు తెరువబడియుండెను. మరియు నేను మొదట వినిన స్వరము బూరధ్వనివలె నాతో మాటలాడగా వింటిని. ఆ మాటలాడిన వాడు ఇక్కడికి ఎక్కి రమ్ము; ఇక మీదట జరుగవలసిన వాటిని నీకు కనుపరచెదననెను.

ఇక్కడికి ఎక్కి రమ్మని దేవుడు యోహాను ద్వారా ప్రకటన గ్రంథం నుండి మనకిచ్చిన పిలుపును అందుకొని పరలోకమునకు వెళ్లుటకు మనము సిద్ధపడుదాం.

**అట్టి కృప పరిశుద్ధాత్మ దేవుడు మనకనుగ్రహించును గాక. ఆమేన్... ఆమేన్...ఆమేన్...**